Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

బుధవారం 12-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :161 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## బాంబు దాడి నిందితులను వదలబోం

### భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక



**బాధాతప్ప హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి**

దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు.

పేజి 2లో ▶

## ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తం

**విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ అమలు**

**ప్రధాన నగరాల్లో నిఘా కట్టుదిట్టం**

దేశ రాజధాని ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తమైంది. ఈ మేరకు దేశంలో హైఅలర్ట్ ప్రకటించింది. ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్, బీహార్ సహా పలు రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, జైపూర్ వంటి ప్రధాన నగరాల్లో భద్రతా దళాలు నిఘాను పెంచాయి.

పేజి 2లో ▶



## సిట్ విచారణకు హాజరైన తితిదే మాజీ ఈవో ధర్మారెడ్డి



తిరుపతి: తిరుమల కల్తీ నెయ్యి కేసులో విచారణను సిట్ వేగవంతం చేసింది. వైకాపా అధికారంలో ఉండగా తితిదే ఈవోగా పనిచేసిన ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారించారు. తిరుపతిలోని సిట్ కార్యాలయంలో విచారణకు ఆయన హాజరయ్యారు. ధర్మారెడ్డి ఈవోగా ఉన్న సమయంలో పెద్ద ఎత్తున నెయ్యి కల్తీ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పలు అంశాలపై ఆయన్ను అధికారులు ప్రశ్నిస్తున్నారు. గతంలో తితిదే ఛైర్మన్‌గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చి విచారించనున్నట్లు తెలుస్తోంది.



## మొంథా తుపాను నష్టం.. సీఎంతో కేంద్ర బృందం భేటీ



2లో

## బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నేషనల్ పార్కు అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు.

పేజి 2లో ▶

# ప్రముఖ కవి అందెశ్రీ అంత్యక్రియలు..

# పాడె మోసిన సీఎం

**పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్**

**హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు**

**పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి**

**అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం**

**ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా**

**పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**



అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ



### అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు.

## విశాఖలో సీఐఐ సదస్సు..

**పోలీసు ఉన్నతాధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష**



అమరావతి: విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 దృష్ట్యా పోలీసు ఉన్నతాధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రముఖులు, ప్రతినిధులు ఉండే హోటళ్ల వద్ద భద్రతపై దృష్టి పెట్టాలన్నారు. విశాఖ నగరం డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. శాఖల మధ్య సమన్వయానికి వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్కే బీచ్, తెన్నేటి పార్కు, రుషికొండ తీరాల్లో గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు ముందుగా తెలియజేయాలని సూచించారు.



## ఈనెల 21లోగా వ్యక్తిగతంగా సీబీఐ కోర్టుకు హాజరవుతా: జగన్

**వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న పిటిషన్‌పై వైకాపా అధినేత జగన్ వెనక్కి తగ్గారు. ఈనెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవుతానని సీబీఐ కోర్టుకు తెలిపారు.**

హైదరాబాద్: వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న పిటిషన్‌పై వైకాపా అధినేత జగన్ వెనక్కి తగ్గారు. ఈనెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవుతానని సీబీఐ కోర్టుకు తెలిపారు. యూరప్ పర్యటనకు వెళితే ఈనెల 14వరకు కోర్టుకు హాజరు కావాలని గతంలో సీబీఐ కోర్టు ఆదేశించింది. హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకు అనుమతివ్వాలంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. జగన్ అభ్యర్థనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీబీఐ ఇవాళ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో వ్యక్తిగత హాజరుకు వారం రోజులు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో ఈనెల 21 వరకు సమయం ఇచ్చేందుకు సీబీఐ కోర్టు అంగీకరించింది.

## జూబ్లీహిల్స్‌లో గెలుపు ఎవరిది?.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలివే..




**హెచ్ఎంఆర్ సర్వే.. కాంగ్రెస్‌కు 48.3శాతం, భారత రాష్ట్ర సమితికి 43.18శాతం, భాజపాకు 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది. స్మార్ట్ పోల్ సర్వే .. కాంగ్రెస్‌కు 48.2శాతం, భారత రాష్ట్ర సమితికి 42.1 శాతం, భాజపాకు 7.6 శాతం, ఇతరులకు 2.1శాతం ఓట్లు పోలయ్యే అవకాశముందని తెలిపింది.**

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఈనెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో గెలుపెవరిదనేదానిపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఇలా ఉన్నాయి. చాణక్య స్ట్రాటజీస్ .. కాంగ్రెస్‌కు 46శాతం, భారత రాష్ట్ర సమితికి 43 శాతం, BJP 6 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. హెచ్ఎంఆర్ సర్వే.. కాంగ్రెస్‌కు 48.3శాతం, భారత రాష్ట్ర సమితికి 43.18శాతం, భాజపాకు 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది. స్మార్ట్ పోల్ సర్వే .. కాంగ్రెస్‌కు 48.2శాతం, భారత రాష్ట్ర సమితికి 42.1 శాతం, భాజపాకు 7.6 శాతం, ఇతరులకు 2.1శాతం ఓట్లు పోలయ్యే అవకాశముందని తెలిపింది.

## ఇకపై ఏపీ ప్రజలకూ నేను మామనే:

### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్




2లో

## నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం..

### ముగ్గురి మృతి

నెల్లూరు: నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. చేపల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి.. మినీ వ్యాను, 3 బైక్‌లతో పాటు ఓ చెట్టును ఢీకొట్టింది.



# సంపాదకీయం

## గూగుల్ హబ్‌తో గ్లోబల్ మ్యాప్‌పై విశాఖ!

విశాఖపట్నంలో ఒక గిగావాట్ సామర్థ్యంతో దేశంలో తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా హబ్‌ను స్థాపించడానికి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించిన తరుణంలో సర్వత్రా హర్షాతిరేకాలతోపాటు కొన్ని సహజమైన సందేహాలు వ్యక్తమయ్యాయి. ఇంతటి భారీ సౌకర్యం స్థానిక పవర్ గ్రిడ్‌పై భారం మోపదా? నీటి వనరులను హరించివేయదా? అసలు ఈ స్థాయి పెట్టుబడికి తగినన్ని ఉద్యోగాలను సృష్టించగలదా? వంటి ప్రశ్నలు సామాన్యులలోనూ నిపుణులలోనూ రేకెత్తాయి. కానీ వాస్తవాలను, సాంకేతిక అంశాలను, అంతర్జాతీయ నమూనాలను నిశితంగా పరిశీలిస్తే ఈ ఏఐ హబ్ ఒక భారం కాదనీ భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశం చేసే ఒక సుస్థిర ప్రగతి నమూనా అనీ స్పష్టమవుతుంది. అందరి మదిలో మెదిలే తొలి ప్రశ్న విద్యుత్. కానీ ఈ ప్రాజెక్టు రూపకల్పనే 'స్వయం సమృద్ధి' లక్ష్యంగా జరిగింది. గూగుల్ సంస్థ ఈ హబ్ కోసం అవసరమైన విద్యుత్‌లో 80శాతాన్ని సహజ ఇంధన వనరుల ద్వారా సమకూర్చుకోనున్నది. దీనికోసం ప్రత్యేకంగా ఒక గిగావాట్ సామర్థ్యంతో ఒక సోలార్ పార్క్‌ను నిర్మిస్తోంది. ఇది మామూలు విషయం కాదు. ప్రజల అవసరాలకోసం ఉద్దేశించిన గ్రిడ్‌పై భారం మోపకుండా, ఒక పారిశ్రామిక దిగ్గజం తన సొంత హరిత ఇంధన వనరులను సృష్టించుకోవడం ఇదే ప్రప్రథమం. దీని వల్ల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రిడ్‌పై ఈ ప్రాజెక్టు కారణంగా పడే భారం సున్న! ఇక సాంకేతిక సామర్థ్యం విషయానికి వస్తే గూగుల్ డేటా సెంటర్లు అద్భుతమైన పనితీరుకు మారుపేరు. విద్యుత్ వినియోగ సామర్థ్యానికి కొలమానమైన 'పవర్ యూసేజ్ ఎఫెక్టివ్‌నెస్' (పీయూఈ) గూగుల్ సెంటర్లలో సగటున 1.10శాతం. అంటే కంప్యూటింగ్ శక్తికి 10శాతం మాత్రమే అదనపు విద్యుత్ అవసరం. అదే సగటు పరిశ్రమ పీయూఈ 1.58గా ఉంది. అంటే అక్కడ కంప్యూటింగ్‌కు వాడినంత శక్తిలో 58శాతం అదనంగా వృథా అవుతోందన్నమాట. గూగుల్ సాంకేతికత ఎంత శక్తిని ఆదా చేస్తుందో, ఎంత పర్యావరణ భారాన్ని తగ్గిస్తోందో దీనినిబట్టి అర్థం చేసుకోవచ్చు. ఈ 1 గిగావాట్ సోలార్ పార్క్ డేటా సెంటర్‌కు మాత్రమే కాదు. రాష్ట్ర రెన్యూవబుల్ ఎనర్జీ లక్ష్యాలకు కూడా భారీ ఊతం ఇస్తున్నది. పారిశ్రామిక ప్రగతి, పర్యావరణ బాధ్యత కలిసే సాగగలవని నిరూపిస్తోంది. నీటి వినియోగంపై కూడా ఆందోళనలు సహజం.

కానీ వాస్తవ గణాంకాలను పరిశీలిస్తే ఈ భయాలు నిరాధరమైనవని అర్థమవుతుంది. ఉదాహరణకు విశాఖ ఉక్కు కర్మాగారం రోజువారీ నీటి వినియోగం సుమారు 38 మిలియన్ గ్యాలన్‌లు (ఎంజీడీ). దీనితో పోల్చినప్పుడు, ఈ భారీ ఒక గిగావాట్ డేటా సెంటర్ మొత్తం వినియోగ అంచనా కేవలం 5 ఎంజీడీ మాత్రమే. అంటే ఇది స్టీల్ ప్లాంట్ వాడకంలో 15శాతం కంటే తక్కువ. ఇది కూడా గరిష్ఠ అంచనా మాత్రమే. అంతేకాకుండా విశాఖకు ఉన్న తీరప్రాంతం ఒక సహజవరంగా ఉపయోగపడనున్నది. ఈ ప్రాజెక్టులో మంచినీటి వాడకాన్ని దాదాపు సున్నాకు తగ్గించే సాంకేతికత అందుబాటులో ఉంది. ఆధునిక సముద్రపు నీటి ఆధారిత శీతలీకరణ వ్యవస్థ (సీ వాటర్ కూలింగ్)ను ఇక్కడ వినియోగిస్తారు. సముద్రపు నీటిని నేరుగా కాకుండా హీట్ ఎక్స్ఛేంజర్‌ల ద్వారా వేడిని చల్లార్చడానికి ఉపయోగిస్తారు. దీనివల్ల అమూల్యమైన మంచినీటి వనరులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. హైదరాబాద్ లేదా బెంగళూరు వంటి లోతట్టు నగరాలలో ఇలాంటి ప్రాజెక్టు వస్తే వారు ఖచ్చితంగా తాగునీటి వనరులపైనే ఆధారపడాల్సి వచ్చేది. కానీ విశాఖతీరం మనకు వ్యూహాత్మక ప్రయోజనాన్ని ఇచ్చింది. ఇవి క్లోజ్డ్ లూప్ వ్యవస్థలు, అంటే నీటిని ఒకసారివాడి వదిలేయకుండా దాన్నే శుద్ధి చేసి చల్లార్చి పదే పదే అంతర్గతంగా వినియోగిస్తారు. దీనివల్ల నీటి వృథాకు ఆస్కారం ఉండదు. ఇది స్థానిక జలవనరులపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపని ప్రణాళిక. కేవలం నిర్మాణ సమయంలోనే ఉద్యోగాలు లభిస్తాయనేది ఒక అపోహ మాత్రమే. అమెరికా డేటా సెంటర్ పరిశ్రమపై 2025 పీడబ్ల్యూసీ అధ్యయనం దీనికి సంబంధించిన వాస్తవాలను కళ్లకు కట్టేలా చూపింది. ఈ అధ్యయనం ప్రకారం ప్రత్యక్ష ఉపాధి 2017లో 4,00,100 నుంచి 2023 నాటికి 6,03,900 ఉద్యోగాలకు పెరిగింది. కానీ అసలు కథ ఇక్కడే ఉంది. పరోక్ష, ఉపాధిని కూడా కలిపితే ఈ పరిశ్రమ ద్వారా పొందిన ఉద్యోగాలు అదే కాలంలో 2.9 మిలియన్ల నుంచి 4.7 మిలియన్లకు పెరిగాయి. ఇది ఏడు రెట్ల ప్రభావాన్ని సూచిస్తుంది. ఈ లెక్కన విజన్ ఏఐ హబ్ ద్వారా లభించే 25వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు మొత్తం ఉపాధి వ్యవస్థపై చూపే ప్రభావం 2లక్షలకు పైమాటే. అతిముఖ్యమైన విషయం ఏమిటంటే%-% ఈ ఉద్యోగాలు తాత్కాలికం కావు. ఇక్కడ లభించే నైపుణ్యాలు (హైటెక్ నిర్మాణం, ఫైబర్ ఆప్టిక్స్, నెట్‌వర్క్ నిర్వహణ) కేవలం ఒక ప్రాజెక్టుకే పరిమితం కావు. ఇవి మొత్తం డిజిటల్ పరిశ్రమలకు అవసరం. 2030 నాటికి భారతదేశ డేటా సెంటర్ సామర్థ్యం 5%-%6 గిగా వాట్‌లకు చేరనుంది. ఈ దూకుడుగల పైప్‌లైన్‌కు, ఇక్కడ శిక్షణ పొందిన నిపుణులకు నిరంతరంగా జాతీయ డిమాండ్ ఉంటుంది. ఇక ఒక ప్రాజెక్టు కాదు.

ఒక నైపుణ్యభరిత పారిశ్రామిక శక్తికి పునాది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన రూ.22వేల కోట్ల ప్రోత్సాహకాలను కొందరు ఉచితాలుగా తప్పుగా అన్వయించుకుంటున్నారు. ఇది ఉచితం కాదు. రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టిన వ్యూహాత్మక పెట్టుబడి. దీని ద్వారా రాబోయే ప్రతిఫలం అపారమైనది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక అంచనాల ప్రకారమే ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తికి (జీఎస్‌డీపీ) ఏటా రూ.10,518 కోట్లు అదనంగా సమకూరనుంది. అంటే కొన్ని సంవత్సరాలలోనే ప్రోత్సాహకాల విలువ తిరిగి రాబడుతుంది. ఇది కేవలం సిద్ధాంతం కాదు. ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైన నమూనా. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు వ్యూహాత్మక ప్రోత్సాహకాలను ఇచ్చి దీర్ఘకాలిక, అధిక విలువగల రాబడిని పొందుతున్నాయి. మన రాష్ట్రం అనుసరిస్తున్నదీ అదే విజయవంతమైన మార్గం. డేటా సెంటర్ల రాక కేవలం సాంకేతిక పెట్టుబడి కాదు. అది ఒక సంపూర్ణ ప్రాంతీయ పరివర్తనకు నాంది పలుకుతుంది. ప్రపంచవ్యాప్త ఉదాహరణలే ఇందుకు సాక్ష్యం. అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో యాష్‌బర్న్ పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల్ని డేటా సెంటర్ అల్లీ (డేటా సెంటర్ల వీధి) అని పిలుస్తారు. యూరప్‌లోని డబ్లిన్ (ఐర్లాండ్) వంటి ప్రాంతాలలో ఈ హైపర్‌స్కేల్ సౌకర్యాలు వచ్చిన ఐదేళ్లలోనే రియల్‌ఎస్టేట్ విలువ 25శాతం నుంచి 40శాతం వరకు పెరిగాయి. ఇది కేవలం నివాస గృహాలకు పరిమితం కాదు. దానికి అనుబంధంగా కొత్త లాజిస్టిక్ పార్కులు, సేవారంగ సంస్థలు, హాస్పిటాలిటీ (హోటళ్ళు), మౌలిక సదుపాయాలు వేగంగా విస్తరించాయి. విశాఖపట్నం కూడా ఇదే తరహా పరివర్తనకు సిద్ధమవుతోంది. ఈ ఏఐ హబ్, దానికి అనుబంధంగా వస్తున్న సబ్ సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో కలిసి వాణిజ్య, నివాస విస్తరణకు, పర్యాటక రంగానికి, మౌలిక సదుపాయాల ఆధునికీకరణకు భారీ ఊతం లభిస్తుంది. ఇది తీరప్రాంత ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిస్థాయిలో పట్టణ, ఆర్థిక ఉన్నతిని అందిస్తుంది. 80శాతం సంప్రదాయేతర ఇంధనం (రెన్యూవబుల్ ఎనర్జీ), ఉక్కు కర్మాగారం వాడకంలో 15శాతంకన్నా తక్కువ నీటి వినియోగం, ఏటా రూ.10,500 కోట్లకుపైగా జీఎస్‌డీపీకి ఆదాయం, లక్షలాదిమందికి నిరంతర నైపుణ్య ఉపాధి, పూర్తిస్థాయిలో రియల్ ఎస్టేట్ పరివర్తన... ఇవన్నీ చూశాక కూడా ఇది వనరుల హరణం అని చెప్పగలమా? దీనిని

## జూబ్లీహిల్స్‌లో గెలుపు ఎవరిది?..

# ఎగ్జిట్ పోల్స్ అంచనాలివే..

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(భారత రాష్ట్ర సమితి) మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది.

# బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

# ఆరుగురు మావోయిస్టుల మృతి

మొదటి పేజీ తరువాయి

ఘటనా స్థలిలో భారీగా ఆయుధసామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ వెల్లడించారు.

నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపారు.

ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టు కదలికలు ఉన్నట్లు తెలిసిందని, అదనపు బలగాలను అక్కడికి పంపుతున్నట్లు బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకోగా.. పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

# నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం..

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నెల్లూరులోని ఎన్టీఆర్ నగర్ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చెన్నై నుంచి విజయవాడవైపు వెళుతున్న కంటైనర్ లారీ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతులను నజీమ్ మొహిద్దీన్ (67), షేక్ ముజాహిద్ అలీ (36), వి. సురేశ్ (36) గా గుర్తించారు. వీళ్లంతా నెల్లూరు రూరల్‌లోని సిరి గార్డెన్‌కు చెందినవారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు రహదారిపై వాహనాలను తొలగించి.. రాకపోకలను పునరుద్ధరించారు. జిల్లా ఎస్పీ అజిత్ సంఘటన స్థలిని పరిశీలించారు. లారీ ముందు భాగం చెట్టుకు తగలడంతో నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

# ఇకపై ఏపీ ప్రజలకూ నేను మామనే:

మొదటి పేజీ తరువాయి

గుంటూరు (జిల్లా పరిషత్), కాకుమాను: ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కలయిక అద్భుతమని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. ఆ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్‌షెడ్ పథకం కింద రూ.1.20కోట్లతో చేపట్టిన పనులను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పరిశీలించారు. తొలుత శివరాజ్‌సింగ్‌తో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్, కందుల దుర్గేష్ పూజలు చేశారు. అనంతరం పైలాన్‌ను కేంద్రమంత్రులు ఆవిష్కరించారు. ఆ తర్వాత అక్కడ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శివరాజ్‌సింగ్ మాట్లాడారు.

"వెంగళాయపాలెం చెరువు పునరుద్ధరణ చూశాక నాకు చాలా సంతోషం వేసింది. పురాతన చెరువును అత్యాధునికంగా తీర్చిదిద్దారు. దీని ద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. పశువులకు తాగునీరు లభిస్తుంది. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి చెరువును ఉపయోగించవచ్చు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని పంచుతాయి. తక్కువ ఖర్చుతో ఇన్ని సౌకర్యాలు కల్పించిన పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులకు అభినందనలు. దిల్లీ పేలుళ్ల ఘటనలో మృతిచెందిన వారికి ఈ వేదిక నుంచి నివాళులర్పిస్తున్నా. కేంద్రమంత్రి హోదా కంటే ప్రజలకు సేవ చేయడం కోసమే ఇక్కడికి వచ్చా. ప్రజా సేవ దైవ పూజగా భావిస్తా. మధ్యప్రదేశ్‌లో ప్రజలు నన్ను మామ అంటారు. ఇకపై ఏపీ వారికి కూడా నేను మామనే. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో చెరువుల పునరుద్ధరణ చేస్తామని మాటిస్తున్నా" అని శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ ఖాయం: పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో...పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్..

## 14న ఓట్ల లెక్కింపు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6గంటల వరకు క్యూలో ఉన్నవారికి.. ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(భారత రాష్ట్ర సమితి) మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# బాంబు దాడి నిందితులను వదలబోం

మొదటి పేజీ తరువాయి

అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

అంతేకాదు దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు రోజులపాటూ విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ కొనసాగనుంది. ప్రతి ఒక్క ప్రయాణికుడినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ పార్కింగ్‌పైనా దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం ఆదేశాలతో అన్ని రాష్ట్రాల్లోని అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్ట్స్ మాత్రమే కాకుండా బస్టాండ్స్, ప్రభుత్వ కార్యాలయాలూ, రద్దీ ప్రదేశాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు దేశ సరిహద్దుల్లోనూ హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశరాజధాని ఢిల్లీలో హై అలర్ట్ కొనసాగుతోంది. చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర ఉన్న సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 9 మంది దుర్మరణం పాలవ్వగా, 20 మందికి గాయాలయ్యాయి. ఈ దుర్ఘటనతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఎయిర్‌పోర్ట్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన మార్కెట్లలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు తాజా ఘటనతో లాల్ ఖిలా మెట్రో స్టేషన్ ను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. భద్రతా కారణాల దృష్ట్యా లాల్ ఖిలా మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. మరోవైపు దాడి ఘటనపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్, ఎన్‌సీజీ, ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మెట్రో స్టేషన్ సమీపంలోని సీసీటీవీ దృష్యాలను పరిశీలిస్తున్నారు.

# మొంథా తుపాను నష్టం..

## సీఎంతో కేంద్ర బృందం భేటీ

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఇటీవల సంభవించిన ' మొంథా' తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు ఏపీలో పర్యటిస్తున్న కేంద్ర బృందం సీఎం చంద్రబాబును కలిసింది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి నేతృత్వంలో కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పర్యటించిన కేంద్ర బృందం నష్టాన్ని అంచనా వేసింది. తుపాను నష్టంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మధ్యంతర నివేదిక అందజేసింది. రూ.5,267 కోట్ల మేర తుపాను నష్టం వాటిల్లినట్లు నివేదికలో పేర్కొంది. తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థికసాయం ఇచ్చినట్లు కేంద్ర బృందానికి ప్రభుత్వం వెల్లడించింది. రూ.3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

# ప్రముఖ కవి అందెశ్రీ అంత్యక్రియలు..

మొదటి పేజీ తరువాయి

అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థీవ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని

ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్ మరియు బేరి రామచంద్ర యాదవ్

ఇది కథ నిజం న్యూస్

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నదొరా స్వామి బసవమ్మ కన్య స్వామికుటుంబ సభ్యుల అయ్యప్ప స్వామి మహా పడిపూజ గొప్ప మాన్యశ్రీ ఉమామహేశ్వర్ గురుస్వామి అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాలు ఘనంగా కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రస్తుత కార్పొరేటర్ వి జగదీశ్వర్ గౌడ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, నాయకులు రాగం దయాకర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఈశ్వరయ్య ,మారుతి



మరియు కాలనీ పెద్దలు అయ్యప్ప స్వాములు యువజన నాయకులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప స్వామి వడి పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించినారు. స్వామియే శరణమయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప శరణం అయ్యప్ప స్వామి నీ కీర్తిస్తూ భజన పాటలతో అమ్మవారి ప్రాంగణం మారు మోగింది. భజన బృందం స్వామి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అయ్యప్ప ప్రార్థన కాలనీలోఆలకించడం జరిగింది. అయ్యప్ప స్వామి పూజ తరువాత భారీ ఎత్తున భోజనాలు ఏర్పాట్లు చేసి స్వాములకు మరియు అందరికీ అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది.అయ్యప్ప స్వాముల వారి భజన కార్యక్రమం అయ్యప్ప నినాదాలతో నార్సింగి నర్సింగరావు భజన మండలి ఘనంగా అయ్యప్ప స్వామి పాటల ద్వారా భక్తులని స్వామిని అలరించారు ప్రాంగణమంతా మారు మోగిపోయింది. అయ్యప్ప వారి విగ్రహాలను పెట్టి కాలనీవాసులు అయ్యప్ప స్వాములు పెద్దలు ఎంతోమంది పూలతో పూలదండలతో పూజలు చేసి పడిపూజ భోజనాల తర్వాత ముగించడం జరిగింది. అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో వేముల కుప్పు స్వామి నేతాజీ నగర్ వాసులుముద్దంగుల అన్న దొర ,చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు మల్లేష్ ముదిరాజ్ శేర్లింగంపల్లి గోపి నగర్ నల్లగండ్ల గోపనపల్లి వాళ్లు కూడా పాల్గొనడం విశేషం.

# ప్రధాన రోడ్డు కి అడ్డంగా ఉన్న చెట్టుని తొలగించండి

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- రాత్రి వేళలో కనిపించని చెట్టు కొమ్మలు

ఇది కథ నిజం న్యూస్

మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురుగా ఒక కానుగ చెట్టు గత పది సంవత్సరాల నుంచి ఉంది. సెంట్రల్ లైటింగ్ లో భాగంగా ఆ చెట్టు పలు కమ్మలను నరకడం జరిగింది. గత మూడు రోజుల నుండి చెట్టుకొమ్మలు ప్రధాన రహదారికి దగ్గరగా వస్తూ వాహనదారులను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నాయి. ఆ చెట్ల కొమ్మలు వాహనదారుల తలకు కూడా తగులుతున్నాయి. రాత్రి వేళలో ప్రయాణించే వ్యక్తులకు తీవ్ర కష్టంగా ఉంటుంది. కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆ చెట్టు కొమ్మలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు. మూడు రోజులు గడుస్తున్న పంచాయితీ అధికారులు నేటికీ స్పందించడం లేదు. వారి ఆంతర్యం ఏంటో అర్థం కావడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున నేటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాహనదారుల ఇబ్బందిని గుర్తించి తక్షణమే ఆ చెట్టుకొమ్మలు తొలగించాలని మండల ప్రజలు ప్రార్థిస్తున్నారు.



# ప్రజా సంఘాల ఆధ్వర్యం లో దాసరి ఏగొండ స్వామి జన్మదిన వేడుకలు.



ఇది కథ నిజం న్యూస్

గజ్వేల్ మండల కేంద్రంలోని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్. మాలమానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్,దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు ల ఆధ్వర్యంలో ఏగొండ స్వామి జన్మదిన వేడుకలు శాలువాతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏగొండ స్వామి నిరంతరం ప్రజల పక్షాన నిలిచే నేత అని అన్నారు, బాబాసాహెబ్ బాటలో కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసే గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. మహనీయుల బాటలో నడుస్తూ ప్రజల ఆశీస్సులతో మరింత ముందుకు పోవాలని కోరుకున్నారు.

# వెంగళరావునగర్, మధుర నగర్ లలో పర్యటించిన బండి రమేష్



ఇది కథ నిజం న్యూస్

టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని వెంగళరావునగర్ మధుర నగర్ లలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు.ఈరోజు జరిగిన ఉప ఎన్నిక ఓటింగ్ సరళి ఆయన పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ఆయన మాట్లాడారు ఓటింగ్ సమయంలో ఏమన్నా ఇబ్బందులు ఎదుర్కొన్నారా అంటూ వారిని ప్రశ్నించారు.పార్టీ కార్యకర్తలకు ఓటు వేసే విషయంలో అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు.పార్టీకి చెందిన ఓట్ల తో పాటు తటస్థ ఓట్లను పార్టీకి పడేలా చూడాల్సిందిగా కార్యకర్తలకు ఆయన సూచించారు. మొత్తం మీద ఉపఎన్నిక సజావుగా, శాంతియుత వాతావరణంలో ముగిసేలా పార్టీ కార్యకర్తలు కృషి చేసినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, కృష్ణ రాజపూత్ ,ప్రకాష్, అస్లాం ,రాజు తదితరులు ఉన్నారు.

# జిల్లాస్థాయి క్విజ్ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి

ఇది కథ నిజం న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం మామిళ్ళవారి గూడెం గ్రామంలోని టిఎస్ జిహెచ్ఎంఎ, టీఎస్ఏటి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో అశ్వారావుపేట మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మామిళ్ళవారిగూడెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి మద్దాల ప్రవీణ్ కుమార్ కన్సోలేషన్ బహుమతి పొందాడు. మండల స్థాయిలో నారాయణపురం, గుమ్మడవల్లి, అశ్వారావుపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, పోటీల్లో రాణించారు. ఎంఈఓ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత సాధనతోనే సాధికారిత సాధ్యం : ఎంపీడీవో

ఇది కథ నిజం న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామంలో వయోజన అక్షరాస్యత కార్యక్రమం భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో బి. అప్పారావు మాట్లాడుతూ అక్షరాస్యతే వ్యక్తి అసలైన బలం అని తెలిపారు. విద్యలేమి అనేక అనార్థాలకు దారితీస్తుందని, వయోజనులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని సర్టిఫికెట్ కూడా పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాఅధికారి ప్రసాదరావు, నిరక్షరాస్యత వయోజనులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట రోడ్లు ప్రమాదాలకు నెలవు...

- దుమ్ము, ధూళి, రాళ్ళతో వాహనదారుల ఇక్కట్లు...
- ఇకనైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి...
- పలు పత్రికల్లో వచ్చినా కూడా చీమ కుట్టినట్లుగా కూడా లేదు...
- పాదచారులకు తప్పని ఇక్కట్లు...
- స్కూల్ కి వెళుతున్న పిల్లల పరిస్థితి అధ్వానం...

ఇది కథ నిజం న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ పరిధిలో రోడ్డు విస్తరణ నేపథ్యంలో నిర్లక్ష్యం చూపిస్తున్న అధికారులు, రోడ్డు విస్తరణ పనులు పట్టించుకోని అధికారులు దుమ్ము నింపుకుపోతున్న పేట వీదులు, రోడ్డు పక్కన షాపులు ఈ విషయాన్ని గురించి పలు వ్యక్తుల్ని ప్రశ్నించగా వారు చెప్పే సమాధానం ఈ రోడ్డు విస్తరణ విషయంలో రోడ్డు పక్కన నివసిస్తున్న వారిని అడగగా వారు చెప్పిన సమాధానం మూడు నెలల గడువు లోపల రోడ్డు విస్తరణ పూర్తి చేస్తానని పలు నాయకులు, మరియు అధికారులు, కాంట్రాక్టర్లు ఓ సమావేశంలో వాగ్దానాలు చేశారని ఆ రోడ్డు ప్రక్కన నివసిస్తున్న పలు కుటుంబాలు చెప్పిన సమాధానం దీని మీద కఠిన చర్య తీసుకుని ఈ మూడు కిలోమీటర్ల రోడ్డు విస్తరణను పూర్తి చేయమంటూ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

# ఈ రోజున హుస్నాబాద్ పట్టణం లో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా గొంతుక కవి అందె శ్రీ గారికి ఘనంగా నివాళిలలు అర్పించడం జరిగింది..

ఇది కథ నిజం న్యూస్



అందె శ్రీ గారి మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటు...అందె శ్రీ గారి విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు చోరువ తీసుకొని సిద్దిపేట జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేయాలని బి ఆర్ యస్ పార్టీ పక్షాన కోరుతున్నాము అభినందనల తో అయిలేని మల్లికార్జున రెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి

# ఏనమాముల.అడ్తి వ్యాపారిపై కేసు నమోదు

ఇది కథ నిజం న్యూస్

నర్సంపేట డివిజన్ దుగ్గొండి తిమ్మంపేట గ్రామానికి చెందిన రైతు నిల్వ చేసుకున్న ఎండుమిర్చి ని మోసపూరితంగా అమ్ముకున్న వ్యక్తులపై ఏనుమాముల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు వివరాలలోకి వెళ్తే ఏనుమాముల పోలీస్ స్టేషన్ ఎస్సై జవ్వాజి సురేష్ కథనం ప్రకారం తిమ్మపేట గ్రామం, దుగ్గొండి మండలం ,వరంగల్ కి చెందిన రైతు దండు రవి గత ఏడాది మార్చి లో ఏనుమాముల మార్కెట్ కి 17 బస్తాల మిర్చి సరుకును తీసుకువచ్చి రేటు ఉన్నప్పుడు అమ్ముకుందాం అని కళ్యాణి కోల్డ్ స్టోరేజ్ కొత్తపేట రోడ్,ఎనుమాముల లో నిల్వ చేయగా వారు అడ్తి ద్వారా మాత్రమే కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ చేయాలి అనే నిబంధతతో కోల్డ్ స్టోరేజ్ వారితో వ్యాపారం చేసే అడ్తీదారు ద్వారా నమ్మకంగా బస్తాలు నిలువ చేసినట్టు చేసి తీరా నిన్న రైతు అట్టి సరుకును అమ్ముకుందాం అని కోల్డ్ స్టోరేజ్ కి రాగా మీ సరుకును ఇంతకు ముందే మీ అడ్తిదారు తీసుకెళ్లి నాడు కదా అని చెప్పే సరికి రైతు నాకు సంబంధం లేకుండా ఇలా అడ్తి ఎలా వ్యాపారికి ఇస్తారని అడగ గా నువ్వు వెళ్లి నీ అడ్తి యజమానిని అడుగు అనే వరకు రైతుకు అడ్తి వ్యాపారి మిరిపెల్లి రాజు నీ సంప్రదించగా నేను నీ సరుకును అమ్మినాను ఇప్పుడు ఏం చేసుకుంటావో ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అనే సరికి రైతుకి ఏం చేయాలో తెలియక పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇచ్చేసరికి ఇట్టి దరఖాస్తు పై కోల్డ్ స్టోరేజ్ యజమాని మరియు అడ్తిదారు లపై కేసు నమోదుచేసి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

# ఆదివాసి జాగృతిలో కొత్త చేరికలు

ఇది కథ నిజం న్యూస్



తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో పలువురు సంస్థలో చేరారు. హుజురాబాద్ మండలం గణేష్నగర్కు చెందిన చెడుమాకి బిక్షపతిని రాష్ట్ర కోశాధికారిగా నియమిస్తూ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడుతూ,ఆదివాసుల రాజ్యాంగ హక్కుల కోసం ప్రతి ఆదివాసి యువకుడు చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆదివాసి జాగృతి నిర్మాణ దశలో ఉన్నందున, అన్ని ఆదివాసి నాయకులు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాన్ని బలపరచాలని కోరారు.ఆదివాసి తెగలు విద్యా, ఉపాధి రంగాల్లో వెనుకబడి ఉన్నాయని, ప్రతి సమస్య పరిష్కారానికి ఉద్యమ పంథా అవసరమని తెలిపారు. సమాజానికి ఆదివాసుల సమస్యలను తెలియజేయడంలో ప్రతి నాయకుడు ముందుండాలని సూచించారు.కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కురుసంగి వేణు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆత్రం పురుషోత్తం, నిజామాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మడావి మంజుల, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కూతాడ శ్రీనివాస్, నాయకులు కుతాడి కుమార్, శడుమాకి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ సురేష్ కుమార్ షెట్కర్

ఇది కథ నిజం న్యూస్



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నారాయణఖేడ్ మండల పరిధిలోని జగన్నాథ్పూర్ గ్రామానికి చెందిన బీరదర్ ప్రతాప్ ఇటీవల కర్ణాటక రాష్ట్రం బీదర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ఆయన కాలు, చేయి విరగడంతో ప్రస్తుతం హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ సురేష్ కుమార్ షెట్కర్ ఈ రోజు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ప్రతాప్ గారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిని వైద్యుల నుండి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందేలా తగు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి అధికారులను కోరారు.ప్రతాప్ త్వరగా కోలుకోవాలని సురేష్ షెట్కర్ ఆకాంక్షించారు.

# సిఐటీయూ మండల కన్వీనర్ గా నిమ్మల మధు ఏకగ్రీవంగా ఎన్నిక

ఇది కథ నిజం న్యూస్

మండల కేంద్రంలోని సోమవారం రోజున రాయల్ ఫంక్షన్ హాల్లో జరిగిన సిఐటియు మండల మహాసభలో మరో సారి సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో 22 మందిని మండల కమిటీ సభ్యులుగా దుబ్బా ధనలక్ష్మి,బుగ్గా వెంకట నర్సమ్మ,ఒరుగంటి శ్రీను, చిక్కుల శ్రీను,గంటా శ్రీనివాసరావు,వర్క రుక్మధరావు,వగ్గేల దారయ్య, కీసరి జయ,గుగలోతు శంకర్?,నల్లి సుజాత, ఎస్కే మస్తాన్,సూరం పుల్లారావు, సంగం అంజమ్మ, ముదిగొండ సావిత్రి, నిమ్మల వెంకటేశ్వర్లు, ఉమా,తేజవత్ క్రాంతి, మారగాని గిరి,చిక్కుల అంజి, బోమ్మ వెంకటేశ్, వీరితో పాటు మరో ఇద్దరిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలి, కార్మికుల పట్ల బిజెపి ప్రభుత్వం చులకన భావంతో వ్యవహరిస్తుందని కార్మికులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని,కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తోక్కలని చూస్తే కార్మికులందరిని ఏకం చేసి కార్మిక వర్గ పోరాటాలు నిర్వహిస్తామని, కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని, భవిష్యత్తు లో సిఐటియు ఉద్యమాన్ని కార్మికుల వద్ద కు తీసుకువెళ్ళి అన్ని రంగాల కార్మికులను చైతన్య పరిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని, మండలంలో కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని, కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చిన కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తామని, మండలంలో అన్ని రంగాల కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి



దుబ్బా ధనలక్ష్మి, బుగ్గా వెంకట నర్సమ్మ, ఒరుగంటి శ్రీను, చిక్కుల శ్రీను,వర్క రుక్మధరావు, మేకల రమేష్, పాల్గొన్నారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

ఇది కథ నిజం న్యూస్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఈ రోజు షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్ 12, 14, 16, 17, 18, 23 కేంద్రాలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రతి బూత్ వద్ద పోలింగ్ శాంతియుతంగా జరుగుతున్న విధానాన్ని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించడం ద్వారా మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చని తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ శాతం మందకొడిగా కొనసాగినప్పటికీ, ప్రజలు పెద్ద ఎత్తున బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిస్పాక్షికంగా ఓటు వేయాలని, ఇది ప్రజాస్వామ్య బలాన్ని పెంచుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలను, పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.



భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు ప్రతి పౌరుడి గౌరవ చిహ్నమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించాలని గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మొత్తానికి ప్రజాస్వామ్య పండుగగా భావించే ఈ ఎన్నికల్లో అందరూ చురుకుగా పాల్గొని అధిక శాతంలో పోలింగ్ నమోదు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాల విద్యార్థికి జిల్లా స్థాయిలో అరుదైన గౌరవం

- సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అవార్డ్ ప్రధానం..
- ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్..

ఇది కథ నిజం న్యూస్



దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విఘ్నేశ్వరికి సిద్దిపేట జిల్లా స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. అక్టోబర్ 21 తేదీన పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ వారు నిర్వహించిన డ్రగ్స్ వాడకం వలన నష్టాలు.. డ్రగ్స్ నివారణలో పోలీస్ ల పాత్ర అన్న అంశంపై వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో ఎనిమిదవ తరగతి విఘ్నేశ్వరి ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలియచేశారు. మంగళవారం నాడు జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికేట్,మేమొంటో అందుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని,డ్రగ్స్ విషయంలో పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ ఇది అరుదైన గౌరవం అని, నేటి కాలంలో సమాజాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ అని, వీటికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ నివారణలో పోలీస్ వారి పాత్రను వివరిస్తూ, 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి, డ్రగ్స్ కు సంబందించిన సమాచారం అందితే వెంటనే పోలీస్ వారికి తెలియచేయ గలరని తెలిపారు. విద్యార్థిని విఘ్నేశ్వరి మాట్లాడుతూ నాకు ఈ గౌరవం దక్కినందుకు, నన్ను ప్రోత్సహించినందుకు ప్రిన్సిపాల్ గారికి,తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ కి రుణపడి ఉంటానని తెలిపింది. ఉపాధ్యాయ బృందం విఘ్నేశ్వరిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ అధికార్లు, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మంద రంజిత్ కుమార్ కి డాక్టరేట్

## డిగ్రీ ప్రదానం కృషికి ప్రతీకగా మరో మైలురాయి

ఇది కథ నిజం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలోని అగ్ర సాంకేతిక విద్యాసంస్థ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ నుండి ఎనర్జీ సిస్టమ్స్ విభాగంలో డాక్టరేట్ డిగ్రీను మంద రంజిత్ కుమార్ 2025 నవంబర్ 11న పొందడం గర్వకారణం. "రూపకల్పన మరియు విశ్లేషణ ఎస్పీవి యొక్క సిస్టమ్ లు కోసం ఉన్నత ఎలక్ట్రికల్ అవుట్‌పుట్ భిన్నమైన వాటితో ఎంపిపిటి టెక్నిగ్యూస్" అనే అంశంపై ఆయన విలువైన పరిశోధన చేశారు. ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ రెక్టర్ డా. కె. విజయ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. మంద రంజిత్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలూరుపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో ప్రాథమిక విద్యనభ్యసించి, 10వ తరగతిలో మండలంలో రెండవ ర్యాంక్ సాధించారు. తరువాత కొత్తగూడెం నలందా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు 920 మార్కులు సాధించి, ఎంసెట్ ద్వారా పాల్వంచాలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్) శాఖలో బి.టెక్ సీటు పొందారు. బి.టెక్ సమయంలోనే ఆల్ ఇండియా గేట్ పరీక్షలో అద్భుత ర్యాంక్ సాధించి, జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో ఎం.టెక్ సీటు పొందారు. ఎం.టెక్‌ను జేఎన్‌టీయూహ్‌లో విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం, మళ్లీ ఆల్ ఇండియా గేట్ ర్యాంక్ ఆధారంగా జేఎన్‌టీయూహ్‌లోనే పీహెచ్.డి ప్రవేశం పొందడం ఆయన విద్యా ప్రయాణంలో మరో గొప్ప ఘట్టంగా నిలిచింది. విద్యార్థి జీవితంలో ఆయన కేవలం విద్యార్థిగా మాత్రమే కాకుండా విద్యార్థి నాయకుడిగా ఎదిగి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారు. విశ్వవిద్యాలయంలోని టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ, జేఎన్‌టీయూహెచ్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడిగా విలువైన సేవలు అందించారు. తదుపరి, ఆయన జేఎన్‌టీయూహెచ్ జెఎసి చైర్మన్ పదవికి



కూడా నియమితులయ్యారు. విద్యార్థి ఉద్యమాలతో పాటు తన పరిశోధనలో కూడా పట్టుదలతో కొనసాగి, నేడు డాక్టరేట్ డిగ్రీ సాధించడం ఆయన కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ప్రతీక. అంతేకాకుండా మంద రంజిత్ కుమార్ ఒకే కమ్యూనిటీతో కాకుండా అన్ని కమ్యూనిటీలతోనూ మంచినడవడి, పరస్పర గౌరవభావం కొనసాగిస్తూ,తన పుట్టిన కమ్యూనిటీకి న్యాయం జరిగేలా అనేక పోరాటాలు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలతో సమానమైన సంబంధాలు కొనసాగిస్తూ, ఐక్యత, సామాజిక సమానత్వం కోసం తనదైన రీతిలో కృషి చేస్తున్నారు. తన విద్యా ప్రయాణం మాత్రమే కాదు, సమాజం పట్ల కూడా ఆయనకు ఉన్న నిబద్ధత ప్రశంసనీయం. తన మాల కమ్యూనిటీ అభ్యున్నతి కోసం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, సమాజ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. జేఎన్‌టీయూహెచ్ జెఎసి కమిటీ మరియు మాల మహానాడు రాష్ట్ర కమిటీ తరపున మంద రంజిత్ కుమార్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ,భవిష్యత్తులోఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య , రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు , ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గురుకుల స్వర్ణోత్సవాల సందర్భంగా కొత్త స్టేజ్ శంకుస్థాపన

ఇది కథ నిజం న్యూస్



కిన్నెరసాని గిరిజన గురుకుల పూర్వ విద్యార్థి తేజావత్ జానకిరామ్ (అంజనపురం గ్రామానికి చెందిన వారు, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉద్యోగవృత్తిలో ఉన్నారు) తమ పాఠశాలపట్ల ఉన్న అనుబంధం, ప్రేమ, సేవ భావంతో డిసెంబర్ 28 ఆదివారం జరిగే స్వర్ణోత్సవాల సందర్భంగా పాఠశాలకు ఆర్థిక సహకారం అందించారు. ఆ సహకారంతో పాఠశాల/కళాశాల ఆవరణలో ఉన్న పాత స్టేజ్ స్థానంలో కొత్త స్టేజ్ నిర్మాణానికి శంకుస్థాపన మరియు భూమి పూజ కార్యక్రమం మంగళవారం రోజున పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్వర్ణోత్సవాల విజయవంతమైన నిర్వహణకు ఇది తొలి, ముఖ్యమైన అడుగు అని భావిస్తున్నాము. పాఠశాలలో అభ్యసిస్తున్న భవిష్యత్తు తరాలకు ఇది ఒక శాశ్వత ముద్రగా నిలుస్తుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తమ పాఠశాల అభివృద్ధికి, తమ స్వస్థల విద్యార్థుల విద్యాభివృద్ధికి హృదయ పూర్వకంగా సహకరించిన జానకిరామ్ కి పాఠశాల తరపున ప్రిన్సిపాల్ ఎస్ఎస్. శ్యామ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేలా కృషి జరగాలి

- కిన్నెరసాని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్

ఇది కథ నిజం న్యూస్



గిరిజనుల సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, తరతరాలకు సంక్రమింపజేయాలనే ఉద్దేశంతో కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో మంగళవారం రోజున బంజారా తెగకు అత్యంత ప్రాధాన్యత కలిగిన "సీత్లాపండుగ" ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సమాజానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు, పండుగ యొక్క మహత్తు మరియు సామాజిక ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయుల నేతృత్వంలో విద్యార్థులకు వివరణాత్మక అవగాహన కల్పించబడింది. పండుగ సందర్భంగా సంప్రదాయ నృత్యాలు, గుర్తింపు చిహ్నాల ప్రదర్శనలు వంటి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. శ్యామ్ కుమార్ "గిరిజన సంస్కృతి మహత్తు అమూల్యం. దానిని గౌరవంగా అర్థం చేసుకొని సంరక్షించడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి పి. తిరుపతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన : ఐటీడీఏ అధికారి రాహుల్



ఇది కథ నిజం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామం పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ప్రారంభించారు. ఆయన వివిధ వైద్య విభాగాలను పరిశీలించారు. ఈ శిబిరంలో కంటి, స్త్రీల, చిన్నారుల, హృదయ, మానసిక, క్షయ వ్యాధులపై వైద్యులు ప్రజలకు సేవలు అందించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో అప్పారావు పాల్గొన్నారు.

# తెలంగాణ కవి అందెశ్రీ మృతికి టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ సంతాపం

ఇది కథ నిజం న్యూస్





తెలంగాణ ఉద్యమ పాటల రచయిత, ప్రముఖ కవి, పద్మశ్రీ శ్రీ అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ (టీ.ఎన్.జి.ఓస్) యూనియన్, హైదరాబాద్ జిల్లా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన 'జయ జయహే తెలంగాణ' వంటి అద్భుత గీతాలను, కన్నీటిని తట్టే 'మాయమైపోతున్నడమ్మా' వంటి అజరామరమైన పాటలను అందించిన అందెశ్రీ గారి మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు. ఆయన పాట, మాట మొత్తం తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ముఖ్యంగా, తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ మా ఇంటికి అప్పుడప్పుడు వచ్చి, భోజనం చేసే రోజులను ఈ సందర్భంగా అధ్యక్షులుగా విక్రమ్ కుమార్, గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విక్రమ్ కుమార్,అధ్యక్షులు, కురాడి శ్రీనివాస్,కార్యదర్శి మాట్లాడుతూ ఉద్యమకారులకు, ఉద్యోగులకు ఆయన ఎప్పుడూ ఒక దిక్సూచిగా నిలిచారు. కవి అందెశ్రీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.